ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 14 ఏప్రిల్ , 2026 | పేజీలు : 06




వివరాలు లోపలి పేజీలో

ప్రజా కళాకారులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

# రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ** : రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ట్రీ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సోమవారం క్లాక్ టవర్ సెంటర్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాల ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.జీవితం విలువైనది అనే సందేశంతో రోడ్డు సేఫ్టీ వృక్షాన్ని ప్రతీకగా చూపిస్తూ, మనిషి జీవితాన్ని రక్షించుకోవడం ఎంత ముఖ్యమో వివరిస్తూ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. హెల్మెట్ ధరించినప్పుడు ప్రమాదం జరిగినా ఎలా రక్షణ లభిస్తుందో, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయో ప్రదర్శన ద్వారా ప్రజలకు స్పష్టంగా వివరించారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి,డిటిఓ లావణ్య,వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,మోటారు ఇన్స్పెక్టర్లు కొండయ్య ,మల్లికార్జున్, భాస్కర్ రెడ్డి,ఉషశ్రీ,సోని ప్రియ,చిరంజీవి,గోపీనాథ్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.




**కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి** : మండలాల ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా రబి ధాన్యం సేకరణ పై మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అన్ని మండలాల్లో అధికారులు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్ చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని,ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.

**వనమహోత్సవంలో మొక్కలు నాటే లక్ష్యం**

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈవాన కాలం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. అలాగే 2027 సంవత్సరానికి గాను ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకుని మొక్కలు పెంచాలని చెప్పారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వనమహోత్సవం కింద ఈ సంవత్సరం నాటనున్న మొక్కలు ,2027 వన మహోత్సవానికి అవసరమైన మొక్కల పెంపకంపై ప్రణాళికతో సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో మొక్కల పెంపకం కార్యక్రమం వేగంగా కొనసాగుతున్నదని ,2025/26 సంవత్సరం జిల్లాలో మొత్తం 68 లక్షల మొక్కలకు గాను 90 శాతం మొక్కలు నాటడం జరిగిందని, 2026/27కు సంబంధించి డిఆర్డిఓ ద్వారానే 32 లక్షల 12 వేల మొక్కలు నాటినట్లు వెల్లడించారు.

# అగ్నిమాపక శాఖ నియమాలు పాటించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : అగ్నిమాపక శాఖ నియమాలను పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా హోటల్ నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అన్నారు. సోమవారం అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అగ్నిమాపక నివారణ పట్ల ముద్రించిన అవగాహన పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్స్లో అగ్నిమాపక పరికరాలు అన్ని వేళలా పనిచేసేలా ఉంచాలన్నారు. ప్రతి అంతస్తులో మొదటి ద్వారాలు అగ్నిమాపక పరికరాలు తెరిచే ఎస్కేప్ ప్లాన్ ఉండాలని చెప్పారు. ఎయిర్ కండీషన్ ద్వారా మంటలు వ్యాప్తి చెందకుండా డ్యాంపర్స్ ఏర్పాటు చేయాలని వాటిని ఆటోమెటిక్ డిటెక్టవ్ సిస్టమ్కు అనుసంధానం చేయాలని సూచించారు. విద్యుత్ వైరింగ్, స్విచ్లు, ఇతర పరికరాలు క్రమం తప్పకుండా చెక్ చేసుకోవాలని ఏదైనా లోపాలు ఉంటే వెంటనే సరి చేసుకోవాలన్నారు. హోటల్ సిబ్బంది అందరికి ఎక్విప్మెంట్పై శిక్షణ ఇవ్వాలన్నారు. తరచు మాక్డ్రిల్స్ నిర్వహించాలని, అగ్నిమాపక లాంటి అత్యవసర సమయాలలో ఏ విధంగా ప్రవర్తించాలో శిక్షణ ఇవ్వాలన్నారు. వంట గదిలో అగ్నిప్రమాదం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి జానయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు, అడిషనల్ పిడి సురేష్, డిఎంఓ నాగేశ్వర శర్మ, ఏఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



# దళారులు రైతులను మోసం చేస్తే చర్యలు

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/మోటకొండూర్** : రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో వంగపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకంగా ధాన్యం కొనుగోలు నిర్వహించడంతోపాటు, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ను కూడా వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. దళారులు రైతులను మోసం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ తహసిల్దార్ రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి, సర్పంచులు పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్, ప్రదీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్ పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలోని చిర్రగూడూరు గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధర పొందాలని కోరారు. తదనంతరం రోడ్డు సేఫ్టీ వారోత్సవాలలో భాగంగా ఎస్ఐ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ చేడే చంద్రయ్య, తహశీల్దార్ శేషగిరిరావు, పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : చీమల కొండూరు గ్రామంలో మెయిన్ రోడ్డు వద్ద గ్రామ మాజీ సర్పంచ్ జిలుగు సతీష్ పవన్ తల్లీ జిలుగు విరమణి జ్ఞాపకర్ధంగా వేసవి కాలం దృష్ట రాయగిరి టూ మోత్కూర్ మార్గాన వెళ్లే ప్రయాణికులకు, వాహనదారులకు దప్పిక తీర్చడానికి చలివేంద్రన్నీ ఏర్పాటు చేశారు. సోమవారం త్రాగునీరు, మజ్జిగ పంపిణీ చేసి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో రహదారి ప్రయాణీకులు, గ్రామ ప్రజలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్, డప్పు నాగరాజు, పల్లెర్ల బాలస్వామి, శిల పర్వతాలు, మంగ రాజు, ఆకుల బద్రి, గాజుల నవీన్ గౌడ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతలపై అవగాహన

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఆధ్వర్యంలో హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ పెట్టుకోకుండా, మద్యం సేవించి వాహనం నడిపితే జరిగే ప్రమాదాల గురించి వివరించారు. మీ నిర్లక్ష్యం వలన మీ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి తీసుకు రావద్దని గ్రామపంచాయతి ఆవరణలో జరిగిన రోడ్డు భద్రతవారోత్సవాళ్లలో ప్రజలకు, యువకులకు అవగాహన కల్పిస్తూ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ సభ్యులు వరికుప్పల స్వామి, పుట్టల లక్ష్మమ్మ, చిన్నలచ్చి శంకరమ్మ, రేపాక పారిజాత యాదయ్య పాల్గొన్నారు.




## ప్రయాణికులు క్షేమంగా గమ్యం చేరుకోవాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండల కేంద్రంలో అరైవ్.. అలైవ్.. కార్యక్రమాన్ని సిఐ రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తెలంగాణ పోలీస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి గ్రామంలో సర్పంచ్, మేధావులు, విద్యావంతులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలతో కమిటీ ఏర్పాటు చేసుకొని రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రమాణం చేయించారు. ప్రత్యేకంగా పిల్లల భద్రతపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. 13 నుండి 18 వరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై జె.జగన్, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి



లింగస్వామి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, యువజన సంఘాలు పాల్గొన్నారు.

## నేడు ఫూలే, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీద ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సలిగంజి స్వామి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఏప్రిల్ 11వ తేదీన పేద కుటుంబంలో జన్మించి భారతదేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కొరకు భారత సమాజాన్ని సమూలంగా సమీకరించిన గొప్ప వ్యక్తులని వారన్నారు. కావున అలాంటి మహనీయుల విగ్రహోష్కరణ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులతోపాటు వివిధ యువజన సంఘాలు కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం విగ్రహా ఆవిష్కరణ కరపత్రాలను ఆవిష్కరించి మండల అధికారులతో పాటు వివిధ పార్టీల నాయకులకు ప్రజా సంఘాల బాధ్యులకు ఆహ్వాన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలిగంజి పృద్వి, పోలబోయిన రమేష్, సలిగంజి శంకర్, పోలేబోయిన యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి గాయత్రి పాఠశాల విద్యార్థులు అనాధలకు వస్త్రదానం



**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని శ్రీసాయి గాయత్రి పాఠశాల విద్యార్థులు తాము దాచుకున్న చిన్న మొత్తాలను మునగాల మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిర ఆనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు సుమారు 300 రూపాయల విలువగల 50 చీరెలను కొనుగోలు చేసి ఆశ్రమంలో సోమవారం విద్యార్థులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, నర్సింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణలు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా చిన్న వయసులోనే పిల్లలకు సమాజం పట్ల బాధ్యత పెద్దల పట్ల గౌరవం, కుటుంబ వ్యవస్థపై ఒక అవగాహన కల్పించే ఆలోచనలో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేసి ఒక విన్నూత్న కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజంపట్ల బాధ్యత కలిగే విధంగా పెద్దల పట్ల గౌరవం పెరిగే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతూ ఆటల పాటలతో పాటు విద్యతో పాటు అనేక అంశాలలో విద్యార్థులకు నేర్పడంలో సాయిగాయత్రి పాఠశాల ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ అర్వపల్లి ఉషారాణి, ఎవో ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయంలో పూజలు

**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. సోమవారం దేవాలయంలో గణపతి పూజ, పుణ్యాహవచనం, మహాన్యాస పూర్వక ఏకాదశి, రుద్రాభిషేకం, సహస్రనామార్చన, మహాలింగార్చాన, పుష్పార్చన పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో గోపూజ నిర్వహించారు. అనంతరం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి నాగేళ్ల శంభిరెడ్డి, మాజీ ఉత్సవ కమిటి సభ్యులు పెళ్లి లచ్చయ్య, రామారావు, మూడెం శ్రీనివాసరెడ్డి, గోళ్ల సంగ య్య, పద్మ, తిరుపతి వెంకయ్య, లక్ష్మ మ్మ పాల్గొన్నారు.



## ప్రతీ ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలి

**ప్రజాపక్షం/మునగాల:** ప్రతి ఒక్కరు విధిగా రహదారి నిబంధనలు పాటించాలని సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆలైవ్, అరైవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షేక్ అజిత్‌మియా, పచ్చిపాల అశ్విని, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, నూతన కమిటి సభ్యులు బొమ్మసాయి పాల్గొన్నారు.



## నిస్వార్థానికి, నిజాయితీకి మారుపేరు గుర్రం యాదగిరిరెడ్డి

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేటకు 1985 నుండి 1999 వరకు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది తన, పర భేదం లేకుండా, నిస్వార్థంగా ప్రతి పార్టీ కార్యకర్తకు, తన దగ్గరికి వచ్చిన ప్రజలకు సేవచేసిన వ్యక్తి సిపిఐ మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి అని, రైతు సంఘానికి అమూల్యమైన సేవలు అందించిన మాజీ రాష్ట్ర నాయకులు గుర్రం యాదగిరి రెడ్డి, నిస్వార్థంగా సేవ చేసినందుకుగాను మూడుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందారని, ప్రజాస్వామ్యంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీకి నిలువుటద్దంలా ప్రజలకు సేవ చేశారని అది కమ్యూనిస్టుల కున్న చిత్తశుద్ధి, నిబద్ధత అని, ఆయన జీవితం నేటి యువతకు, రాజకీయాలకు ఆదర్శమని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ అన్నారు. అప్పుడు కొన్ని రాజకీయ కారణాలవల్ల రామన్నపేట నియోజకవర్గాన్ని నాలుగు పాయలు చేసి విడదీశారని, నేడు మనకు పునర్విభజనలో భాగంగా రామన్నపేటను తిరిగి నియోజకవర్గంగా సాధించుకునే అవకాశం ఉన్నందున అందరం కలిసికట్టుగా పోరాడి నియోజకవర్గాన్ని తిరిగి సాగించుకుందామని, రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి కమిటీలో సిపిఐ భాగస్వామ్యం అయ్యి ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని, కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, టిడిపి, డి.ఎస్.పి, బీఎస్పీ, టీజేఎస్ అన్ని పార్టీల వారు నియోజకవర్గ సాధన సమితిలోభాగమై పోరాడుతున్నారని, మండలంలోని అన్ని వర్గాల వారు మమేకమై ఎలాంటి అరమరకలు లేకుండా అందరి ఆలోచనలతో, మొదట నియోజకవర్గాన్ని సాధించుకుందామని, మన మండల అభివృద్ధే మొదటి ధ్యేయంగా ముందుకు సాగుదామని, నియోజకవర్గ సాధనే మన అంతిమ లక్ష్యమని ఆయన తెలియజేశారు.

## అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామపంచాయతీ నిధులతో గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, వీధిలైట్లు, రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి విషయాల పైన ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సంతోష, ఉప సర్పంచ్ రాచకొండ సాలమ్మ, వార్డ్ మెంబర్లు, గుర్రం రమేష్, బాలగోని మల్లేష్, నీళ్ల అరుణ, రొమ్ముల సత్యం, రాచకొండ మనెమ్మ పాల్గొన్నారు.

## భూదాన వజ్రోత్సవాలకు శాసనమండలి చైర్మన్, ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : భూదానోద్యమ వేదిక పోచంపల్లిలో త్వరలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భూదానోద్యమ 75వ వజ్రోత్సవాలకు ముఖ్య అతిథులుగా రావాలని కోరుతూ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు వెదిరే రామచంద్రారెడ్డి సేవా సమితి, సర్వోదయం మండలి, సంఘమిత్ర ఆధ్వర్యంలో సోమవారం ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ తడక వెంకటేశ్వర్లు, సేవా సమితి గౌరవ సలహాదారులు కొట్టం కరుణాకర్ రెడ్డి, అధ్యక్షులు పోతగళ్ళ దానయ్యపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్, అఖిలభారత సేవా సంఘం మేనేజింగ్ ట్రస్ట్ మహాదేవ్ విద్రోహి, అఖిలభారత సర్వోదయమండలి అధ్యక్షులు వెదిరే అరవింద్ రెడ్డి, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు.





## ముగ్గురు బ్యాటరీల దొంగలు అరెస్టు

ప్రజాపక్షం/నేరేడుచర్ల: జనరేటర్ బ్యాటరీ దొంగతనం కేసులో సోమవారం ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామంలో ఉన్నటువంటి దాంబర్ మిల్లు వద్ద జనరేటర్ బ్యాటరీ, టిప్పర్ బ్యాటరీలను చీమకూరి శివ, కంచుగంటి కార్తీక్, పెంటమట్ల జాని లు దొంగలించారని, ఈ మేరకు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నుండి బ్యాటరీలను స్వాదీనం చేసుకున్నామని అన్నారు.

## నూర్జాహాన్ పేట వాసికి పి.హెచ్.డి పట్టా



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండలంలోని నూర్జాహాన్ పేట గ్రామానికి చెందిన బానోతు హుస్సేన్‌కు సన్‌రైజ్ అళ్వార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగంలో పి.హెచ్.డి పూర్తి చేశారు. దీంతో ఆయనకు పి.హెచ్.డి పట్టాను ప్రధానం చేశారు. డాక్టర్ రూపామ్ జైన్ పర్యవేక్షణలో ఆయన పరిశోధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ పి.హెచ్.డి పట్టాను పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనను ప్రోత్సహించిన తల్లి దండ్రులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ కౌన్సిలర్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న హుస్సేన్ పాఠశాలలో నుంచి పిహెచ్‌డి వరకు పాఠాలు బోధించారని చెప్పారు.

## పోషక అభియాన్

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండలంలోని నాగులపహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషక అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరంజన్ రెడ్డి చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. పోషకాహార ప్రాముఖ్యతను వివరించారు. తల్లులకు సమతుల్య ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమన్నారు. అనంతరం పోషకాహారాన్ని పంపిణీ చేశారు. గర్భిణీ స్త్రీలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాయిని రమేష్, వార్డు సభ్యులు బక్కమ్మ, గ్రామ కార్యదర్శి దివ్యవాణి పాల్గొన్నారు.



## జిల్లా న్యాయమూర్తిగా పనిచేసినందుకు గర్వంగా ఉంది



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :ఉమ్మడి నల్లగొండ జిల్లాలో న్యాయమూర్తిగా వివిధ హోదాలలో పనిచేసేందుకు లభించిన అవకాశం అమూల్యమైనదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహించిన ఎం.నాగరాజు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా చైర్మన్, ల్యాండ్ రిఫార్మ్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌గా, అలాగే రెండవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కోర్టు, అదనపు సెషన్స్ జడ్జి కోర్టుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం నల్లగొండ జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ హోదాలలో న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం పనిచేసి వృత్తిరీత్యా బదిలీపై వెళ్లడం అనేది సహజమైన ప్రక్రియలో భాగమైనప్పటికీ, బదిలీపై వెళ్తున్న సందర్భంలో న్యాయవాదులు బాధను వ్యక్తం చేయడం మేము కూడా సహజంగా బాధపడే విషయం అన్నారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్, సీనియర్ న్యాయవాదులు రామచందర్ రావు,మునగాల నారాయణరావు,నూకల నరసింహారెడ్డి,అమరేందర్ రెడ్డి, జి.జవహర్ లాల్, మేడ మోహన్ రెడ్డి, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో మరింతగా అభివృద్ధి చేస్తాం



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ మున్సిపాలిటిని మరింతగా అభివృద్ధిలో తీర్చిదిద్దుతామని హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోగల తిలక్‌నగర్ 14, 15 వార్డులకు అనుసంధానంగా ఉన్న యూపిఎస్ నెంబర్ వన్ పాఠశాలను మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్‌రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు లు సందర్శించి బోధన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి సంయుక్తంగా సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుజాత చంటి, దగ్గుపాటి కవిత బాబురావు, పులిచింతల వెంకటరెడ్డి, సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్, చిట్టిపోతుల భద్రమ్మ, కోలా ఉదయభాను, కె.నాగేశ్వరరావు, చెనగాని సైదులు, చిన్నపంగు సావిత్రమ్మ, తారకరామారావు, షర్మిల, రాము, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## అవుట్‌సోర్సింగ్ కార్మికులకు రూ.26వేల వేతనం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు నెలకు రూ.26వేల జీతం ఇవ్వాలని బిఆర్‌టియు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కృష్ణా టాకీస్ ఏరియాలో నిర్వహించిన మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట మున్సిపాలిటిని క్లీన్ అండ్ గ్రీన్‌తో తడి, పొడి చెత్త సేకరణలో అగ్ర భాగాన నిలిపింది కార్మికుల కష్ట ఫలితమేనన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చి కార్మికులకు పనిభారం పెంచుతున్నారన్నారు. మండుటెండల దృష్ట్యా కార్మికుల పని సమయాన్ని ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కుదించాలని డిమాండ్ చేశారు. వడదెబ్బకు గురికాకుండా మజ్జిగను పంపిణీ చేయాలన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ అమలు బాధ్యత మున్సిపాలిటిదేనన్నారు. 80 మంది కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేసి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రమాద భీమా రూ.10లక్షలు ఇవ్వాలని, చనిపోతే మట్టి ఖర్చులకు రూ.50వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు బొజ్జ సైదమ్మ, సింగం లక్ష్మమ్మ, వలదాసు మహేష్, బండారు నాగమణి, బచ్చలకూరి కృపమ్మ, రవి, జానీబాబు, కిషోర్, శ్యామల, లచ్చమ్మ పాల్గొన్నారు.

## జలియన్ వాలాబాగ్ అమరులకు నివాళి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: జలియన్ వాలాబాగ్ ఉదంతంలో మృతిచెందిన అమరులకు ఎంసీపీఐయూ, ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13న రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమకారులు సైపుద్దీన్ కిచ్లు, సత్యపాల్‌ల అరెస్ట్‌లను నిరసిస్తూ పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో జలియన్ వాలాబాగ్ పార్క్‌లో సమావేశం కాగా జనరల్ డయ్యర్ తన బలగాలతో చుట్టుముట్టి వేలాది మంది అమాయక ప్రజలను కాల్చి చంపారని అన్నారు. కార్యక్రమంలో వస్కుల సైదమ్మ, కాశీ, భరత్, కిరణ్, మోహన్‌నాయక్, వీరన్న పాల్గొన్నారు.



## వ్యాపార సమయాన్ని పొడిగించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని హోటల్స్ యజమానులు, చిరుబండి వ్యాపారులు తమ వ్యాపార సమయాన్ని రాత్రి 10గంటల నుంచి 11గంటల వరకు పొడిగించాలని కోరారు. సోమవారం పలువురు వ్యాపారస్థులు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించి మాట్లాడారు. తొందరగా దుకాణాలను మూసివేయడం వల్ల పట్టణంలోని అనేక క్రాస్ పాయింట్లు, హోటళ్లలో కూరగాయలు పారవేయడం జరుగుతున్నందున ఒక గంట సమయం పెంచి తమను ఆదుకోవాలని కోరారు. ఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ మోసిన్, నాగేశ్వర్‌రావు, వసంత్‌కుమార్ పాల్గొన్నారు.



## డిగ్రీ ఆన్‌లైన్ సర్వీస్ ఆఫ్ తెలంగాణకు ప్రవేశాల ప్రకటన విడుదల

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి 2026/27 విద్యా సంవత్సరం కు సంబంధించిన డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ ప్రక్రియ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థికి ఈ అప్లికేషన్ చేసుకునే అవకాశం ఉంటుందని హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామారావు తెలిపారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ ఈ అడ్మిషన్ ప్రక్రియ దశల వారిగా ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని, ప్రభుత్వ కళాశాలవిద్యార్థులు భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ప్రధానమైన భూమిక పోషించాలన్నారు. అన్ని రకాల కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు దోస్త్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలపై ప్రభుత్వం, యాజమాన్యం మొండి వైఖరిని వీడనాడాలని టివిఏఈజెఏసి సూర్యాపేట డివిజన్ చైర్మన్ గణేష్ బాబు, కన్వీనర్ సిహెచ్ తిరుపతయ్య, కోకన్వీనర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద విద్యుత్ ఆర్టిజన్, అనుమ్యాన్డ్, పీస్ రేట్ కార్మికులు 6వ రోజు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగమణి, దీప్తి, వెంకన్న, నరేందర్, మారయ్య, రవీంద్ర చారి, శ్యామ్, మురళి, ఇబ్రహీం పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు హర్షణీయం




ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : నిత్యం రద్దీగా ఉండే కూరగాయల మార్కెట్ వద్ద సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 48వ వార్డు కూరగాయల మార్కెట్ వద్ద వారు సుధాకర్ పివిసి కంపెనీ ఎండి మీలా మహదేవ్, వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్నతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, కొణతం రాజేష్, మున్సిపల్ ఇఇ కిరణ్, డిఇ సత్యారావు పాల్గొన్నారు.

## విద్యా అర్హతను బట్టి ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలి

**ప్రజాపక్షం/గుండాల;** విద్యుత్ ఆర్టిజన్ల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించి విద్యా అర్హతను బట్టి విద్యుత్ శాఖలోని ఆర్టిజన్లను కన్వర్షన్ చేసి ఏపిఎస్ఈసి రూల్స్‌ను వర్తింపజేయాలని గత ఐదు రోజులుగా విద్యుత్ ఆర్టిజన్లు చేస్తున్న సమ్మెలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో ఆర్టిజన్లు నిర్వహిస్తున్న సమ్మెకు సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. విద్యుత్ సంస్థలో చాలా ఏళ్లుగా పనిచేస్తున్నటువంటి విద్యుత్ ఆర్టిజన్లకు అర్హతను బట్టి వారికి కన్వర్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చాలిచాలని జీతాలతో వెట్టిచాకిరి చేస్తున్న ఆర్టిజన్లకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రామన్నపేటను నియోజకవర్గంగా పునరుద్ధరించాలని ఏకగ్రీవ తీర్మానం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేటను నియోజకవర్గంగా పునరుద్ధరించాలని మునిపంపుల గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక పాలకవర్గం సమావేశంలో తీర్మానం చేసి అనంతరం గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ రామన్నపేట పాత తాలూకా కేంద్రంగా, మునిసిపాలిటీగా ఉండి అనంతరం 1952 నుండి 2009 వరకు నియోజకవర్గంగా వెలుగొందిందన్నారు. నియోజకవర్గ ఏర్పాటలో జరిగే పోరాటంలో గ్రామ ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపై ముందుకు వచ్చి కదులుతారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, వార్డు సభ్యులు యాదాసు మంగమ్మ, యాదాసు లక్ష్మ ణ్ కుమార్, మేకల రాములు, కూనూరు లక్ష్మ మ్మ, గంటపాక శ్రీను, బూడిద నర్మద, నీల రజిత, మేకల జలంధర్, కట్ట అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/ఆత్మకూరు(యం:) :** మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ నరాల రామలింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరలు పొందాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో క్రాంతి కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పిఎసిఎస్ సిఓ కిరణ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ తండ రమేష్, వార్డు సభ్యులు సత్తయ్య, సుహాసిని, పుష్పమ్మ పాల్గొన్నారు.



# పేదింటిలో.... మార్కుల పంట!

**చదువుల అనూష .. తీర్చావు కన్నవారి ఆకాంక్ష!**
**ఇంటర్‌లో 992 జటంగి అనూష ప్రతిభ**



**ప్రజాపక్షం/నకిరేకల్:** పేదరికం ఆమె సంకల్పాన్ని అడ్డుకోలేకపోయింది. ఆర్థిక ఇబ్బందులు ఆమె ఆశయానికి సంకెళ్లు వేయలేకపోయాయి. కష్టపడితే ఆకాశమే హద్దు అని నిరూపిస్తూ నకిరేకల్ మండలంలోని నోముల గ్రామానికి చెందిన కూలీ దంపతుల కుమార్తె జటంగి అనూష ఇంటర్మీడియట్‌లో 1000కి 992 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. తన తల్లిదండ్రుల ఆశలను సాకారం చేస్తూ అగ్రస్థానంలో నిలిచింది.జటంగి నరసింహ, నాగమ్మల ఏకైక సంతానం అయిన అనూష చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంపొందించుకుంది. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు నోముల ప్రాథమిక పాఠశాలలో,ఆపై ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు నోముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివింది. పదో తరగతిలో 9.5జీపీఏ సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. ఆర్థిక ఇబ్బందుల మధ్య పైచదువులపై అనిశ్చితి నెలకొన్న సమయంలో దాతల సహకారం అందడంతో నల్గొండలోని గౌతమి ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. అనూష సాధించిన విజయంపై నోముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చల్మరాజు,ఉపాధ్యాయులు ఎస్. సుందరి, ఎం.కవిత,టీ.జ్యోతి, జి.శ్రీనివాస చారి,బి. వెంకటయ్య,ఎం.చిన్న యాదగిరి, పి.శంకర్,జె. శైలజ, గోపీనాథ్, పి.పద్మ అభినందనలు తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈనెల 11వ తేదీ శనివారం కామ్రేడ్ చర్కక జగన్నాథం, కాచం కృష్ణమూర్తి కార్యాలయంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎండి జహంగీర్ ఆదేశాల మేరకు మునిపంపుల గ్రామానికి చెందిన మేడి ముకుందం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన కందుల హనుమంతును, ఉపాధ్యక్షులుగా నాగటి లక్ష్మ ణ్, శానకొండ వెంకటేశం, వేముల సైదులు, సహాయ కార్యదర్శిగా కొమ్ము అంజయ్య, అవనగంటి నాగేశ్, ఉంద్రాతి నరసింహ, బొడిగె రజిత కమిటీ సభ్యులుగా పిట్టల పద్మ, వలమల్ల నరసింహ, ఎడ్ల ధనమ్మ, బుర్ర సత్తమ్మ, దండిగా నరసింహ, బలుగూరి అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండమడుగు నరసింహ, బొల్లు యాదగిరి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లల పెంటయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు రాములమ్మ, సిర్పంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి



**ప్రజాపక్షం/చండూరు:** ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని పంచాయితీ కార్యదర్శులకు ఎంపిడిఓ యాదగిరి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మండల పరిధిలోని నెర్మట , దోనిపాముల గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి కూలీలలో మాట్లాడారు. ఎండలు బాగా ఉన్నందున ఉదయం 7గంటలకే పని ప్రారంభించి ఎండ కాకముందే తొందరగా ఇండ్లకు వెళ్లిపోవాలని అన్నారు. పని ప్రదేశంలో షేడ్ నెట్, మంచినీరు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. నర్సరీ మొక్కలను పరిశీలించి మొలకలు బ్యాగులలో 100శాతం మొలకలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా నెర్మట గ్రామంలో నారపాక సైదమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చడానికి తాగునీటి ఏర్పాటు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల దాహర్తిని తీర్చడానికి పని ప్రదేశంలో వాటర్ క్యాన్లను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండా కాలంలో ఉపాధి హామీ పనిచేయడానికి వెళ్లే గ్రామస్థులకు, ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి కాబట్టి వారికి సరిపడా మంచి నీళ్ళు అందచేయాలనే ఉద్దేశ్యంతో రెండు వాటర్ క్యాన్లు, తాగడానికి జెగ్గులు ఏర్పాటు చేయడం జరిగిందని, పని ప్రదేశంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్ట కిషన్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వాతి, గ్రామ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శ

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలం తేర్యాలలో అనారోగ్యంతో పంజాల సుజాత మరణించగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి విషయం తెలుసుకొని సుజాత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోట్ల యాదయ్య, తేరియాల గ్రామ శాఖ అధ్యక్షులు బాలగాని రాజు, యువజన నాయకులు దాసరి మల్లారెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులు సాయికిరణ్, తరుణ్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఒకే మొబైల్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలి

**ప్రజాపక్షం/చండూరు:** రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా, ఫార్మర్స్ రిజిస్ట్రీ, ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లలో ఒకే మోబైల్ నెంబర్‌ను నమోదు చేసుకోవాలని చండూరు మండల వ్యవసాయ అధికారి చంద్రిక సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒకే నెంబర్ ఉండటం వల్ల ప్రభుత్వ పథకాలకు ,ఎరువుల కొనుగోలు ప్రక్రియకు మరింత సులభరతం అవుతుందని అన్నారు. మూడు విభాగాలలో వేర్వేరు నెంబర్లు ఉన్నట్లయితే భవిష్యత్తులో ఎరువుల కొనుగోలు బుకింగ్ సమయంతో సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ మూడు విభాగాలకు వెర్వేరు పోన్ నెంబర్ ఉన్నట్లయితే వెంటనే సంబంధిత ఏఈఓను సంప్రదించి ఒకే ఫోన్ నెంబర్ ఉండే విధంగా అప్‌డేట్ చేయించుకోవాలని రైతులను కోరారు.

## నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పిఏసిఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అనంతారం, సుద్దాల, బ్రహ్మణపల్లి, రామారం, మాసాన్‌పల్లి, మరిపడిగ, తుర్కల షాపురం, వస్తాకొండూరు గ్రామాలలో నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి మోత్కూర్ మార్కెట్ కమిటి చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు ప్రారంభించనున్నట్లు సిఈవో నాగయ్య సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలక వర్గం, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, రైతులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని దూపహాడ్ గ్రామంలో సోమవారం విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన రైతు దొంగరి మురళయ్య తన పాడి గేదెలను మేపడానికి వెళ్తుండగా దొంగరి భద్రయ్య పొలంలో ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో అవి మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ రూ.2లక్షలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమను ఆదుకోవాలని వేడుకున్నారు.

## చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** మండల పరిధిలోని రేవూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి చెందిన లోహిత్, వెంకటసాయి, టి. నర్సింహరాజు, అన్నంగి మహాలక్ష్మి లు సిఎం రిలిఫ్ పండ్‌కు దరఖాస్తు చేసుకోగా వారికి ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జానబోయిన గురవయ్యయాదవ్, మాజీ సర్పంచ్ గంగయ్య, అనంగి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/రామన్నపేట :** బొమ్మలరామారం మండలంలో మే 2 నుండి 10 తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు. సోమవారం స్థానిక రామన్నపేట మండలంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులో దేశ, రాష్ట్ర రాజకీయాలపై శాస్త్రియ ఆలోచనపై విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యలు సవాళ్లపై చర్చించి భవిష్యత్తులో చేపట్టబోయే పోరాటాల కార్యక్రమం రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, శివ కుమార్, చరణ్, నవదీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు భద్రత ప్రతీ ఒక్కరి బాధ్యత




**ప్రజాపక్షం/మోతె :** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా అడిషనల్ ఎస్‌పి జనార్ధన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ వద్ద సర్పంచ్ దోసపాటి అనురాధ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర ప్రసాద్, తహశీల్దార్ వెంకన్న, ఎస్‌ఐ అజయ్‌కుమార్, ఉపసర్పంచ్ ఉపేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శితోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని గుడిమల్కాపురంలోని గ్రామ పంచాయితీలో సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాలపై సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పోల్నేడి నర్సమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన జరగగా ట్రాఫిక్ నియమావళి, హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అనిత, ఉపసర్పంచ్ నర్సింహారావు, వార్డు సభ్యులు సోమ వెంకటేశ్వర్లు, వెంకయ్య, ఆదినారాయణ, రమణ, కొండారెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో సోమవారం కొండమల్లేపల్లి సిఐ నవీన్‌కుమార్ రోడ్డు భద్రత నియమాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులందరు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి, తహశీల్దార్ నరేందర్, ఎంఈవో నాగేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి పానుగోతు డాకునాయక్, ఎస్‌ఐ అజ్మీరా రమేష్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలలో రోడ్డు భద్రతపై స్దానిక పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్ధానిక ఎస్‌ఐ లోకేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ నేరమన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజలు, మంగ్యనాయక్, మంజుల పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అలైవ్ ఆరైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత కార్యక్రమాన్ని సోమవారం పెరిక హస్టల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్



ఇన్స్‌పెక్టర్ జిలానీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాణ పెంపుదల అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వాజీద్‌అలీ, అనంతగిరి ఎస్‌ఐ, కోదాడ అసిస్టెంట్ వెహికల్ ఇన్స్‌పెక్టర్, డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బీబీనగర్ :** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలు నివారించేందుకు కృషి చేయాలని బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో భాగంగా భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, పంచాయతీ కార్యదర్శి ఎండి జహంగీర్, ఉపసర్పంచ్ గోల్ నరసింహ రెడ్డి, వార్డు సభ్యులు బురి సుదర్శన్, పాశం కవిత మహిపాల్, శ్రీశైలం, దేవరుప్పల పృథ్వీ, కట్ట వినోద్ తదితరులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో రోడ్డు భద్రత గ్రామసభ నిర్వహించారు. ఉప్పలపహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ చిన్నం బీరప్ప అధ్యక్షతన జరిగింది. గ్రామసభకి ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ స్థాయి అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** పార్టీలకు అతీతంగా మగ్దంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ శిగా నరేష్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పాలనలో 99 రోజుల ప్రగతి గ్రామ ప్రణాళికలో భాగంగా సేవ్ డ్రైవ్ సేవ్ అలైవ్ రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేశారు. ఉపసర్పంచ్ సోనీ, వార్డ్ మెంబర్స్ మంజుల వెంకటేష్, మట్ట గోపికృష్ణ, ఎర్ర శేఖర్ రెడ్డి, ప్రసన్న, శంకర్, బాలకృష్ణ, పాదం రాధిక, బండారు సురేష్ పంచాయతీ సెక్రెటరీ, శైలజ వాలు సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** రోడ్డు భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి రోడ్డు ప్రమాదాలు, ప్రయాణాలు భద్రతలపై గ్రామ ప్రజలకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుమెంబర్లు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టులు తప్పనిసరిగా వాడాలని లేనిచో ప్రమాదాలకు గురై మరణిస్తే వారి కుటుంబాలలో తమపై ఆధారపడిన వ్యక్తులు అనాధలుగా మారే అవకాశాలు ఉంటాయని మోటకొండూర్ ఎస్సై డి.అశోక్ తెలిపారు. ఈ గ్రామ సభలలో వివిద గ్రామాల సెక్రటరీలు, సర్పంచులు, వార్డు మెంబర్స్ మిగతా ప్రభుత్వాధికారులు, ఆశా వర్కర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరుః** రోడ్డు ప్రమాదాలు జరుగకుండ రోడ్డు పై వెళ్లె ప్రయాణికులు ఏవిధమైన జాగ్రతలు తీసుకోవాలనే దానిపై సోమవారం చండూరు పట్టణంలో, మండలంలోని వివిధ గ్రామాలలో పోలీస్ శాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చండూరులో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సిఐ ఆదిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ,తహసీల్దార్ రమాకాంత్ శర్మ, వైస్ చైర్మన్ భూతరాజు దవరథ , కౌన్సిలర్లు , పోలీస్ సిబ్బంది , ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 'అరైవ్ అలైవ్' క్యాంపెయిన్ 2026లో భాగంగా ఆరు రోజుల కార్యక్రమములో మొదటి రోజు కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించినట్లు ఎస్సై లక్ష్మీ నారాయణ తెలిపారు. 8 నుండి 9 మంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి, కమిటీ సభ్యుల సహకారంతో గ్రామ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాల గ్రామస్థులతో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞను చేయించారు. రోడ్డు భద్రత నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/అనంతగిరి:** రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అనంతగిరి ఎస్‌ఐ నవీన్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు జాగ్రత్తగా నడపాలని, హెల్మెంట్ లేకుండా ప్రయాణం చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ నగరికంటి వీరభద్రమ్మ, వాయిలసింగారం సర్పంచ్ శ్రీనివాసులు, బాలసుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏకు స్వాగతం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మొదటిసారిగా రామన్నపేటకు వచ్చిన సందర్భంగా గజ మాల వేసి, శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు.





## పూర్వ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదాటి రాములు తెలిపారు.గతేడాది పదిలో నియోజకవర్గ స్థాయిలో రెండవ స్థానం పొందిన రాపోలు శృతి ఎంపీసీ విభాగంలో 468 మార్కులు,పొట్ట బత్తుల కావ్య శ్రీ 459 మార్కులు సాధించిందని తెలిపారు.బైపీసీ విభాగంలో ఘర్షకోటి స్వాతి 434 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కోదాటి రాములు,ఉపాధ్యాయులు అభినందించారు.

## మీ-సేవ కేంద్రాలను తనిఖీ



**ప్రజాపక్షం/తిప్పర్తి :** మండలంలోని మీ సేవ కేంద్రాలను సోమవారం తాహసిల్దార్ రామకృష్ణ అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీ సేవ కేంద్రం నిర్వాహకులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం మాత్రమే దరఖాస్తుదారుల నుండి రుసుములు వసూలు చేయాలని సూచించారు. క్కువ రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే,దరఖాస్తుదారులుపెంచిన రేట్లకు అనుగుణంగా చెల్లింపులు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీఓ వీరస్వామి,మీ సేవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫూలే-అంబేద్కర్ జనజాతర జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :**ఈనెల 19న నల్లగొండ టీఎన్‌జిఓ భవనంలో నిర్వహించనున్న జనజాతరను విజయవంతం చేయాలని కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటేపాక కృష్ణ పిలుపునిచ్చారు.సోమవారం నకిరేకల్ యన్ఆర్ భవన్‌లో ఫూలేఅంబేడ్కర్ జనజాతర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మాసం మహానీయుల మాసం అన్నారు.కుల వివక్షఅంటరానితనం నిర్మూలనతో సమానత్వం నెలకొల్పాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్రం వచ్చిన దశాబ్దాలైనా దళితులపై దాడులు, వివక్ష కొనసాగుతున్నాయని, కాలనీల్లో మౌలిక వసతుల కొరత ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వంటేపాక వెంకటేశ్వర్లు,సాకుంట్ల నరసింహ,మర్రి వెంకటయ్య,లూర్థు మారయ్య,వంటేపాక జమదగ్ని,పరమప్ప నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములకు శాశ్వత పట్టా బుక్కులు ఇవ్వాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులకు శాశ్వత పట్టా పాస్బుక్కులు ఇవ్వాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో నిరసన తెలిపారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అసైన్డ్ భూములకు వరంగల్ రైతు డిక్లరేషన్ లో కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని శేట్టిపాలెం ముండ్లపాడు ఇటిక్యాల గ్రామ శివారులో దాదాపు 690 ఎకరాల అసెండ్ భూములు ఉన్నాయని వాటికి శాశ్వత పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం తాహసిల్దార్ హేమలతకు వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పెద్దపంగ సైదులు, మజ్జిగపు సుధాకర్ రెడ్డి,రాజగో



## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మార్చి 14 నుంచి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు సోమవారంతో ముగిశాయి. మిర్యాలగూడలో పదవ తరగతి పరీక్షలకు 12 కేంద్రాల్లో 2,863 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఒక విద్యార్థి పరీక్షలకు రెండు నెలల ముందు మృతిచెందడంతో మిగిలిన 2,862 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈవో ధర్మానాయక్ తెలిపారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఒకరినొకరు సంతోషంగా పలకరించుకుంటూ ఫోన్ నెంబర్లు తీసుకున్నారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ సబ్జెక్టుల్లో చేరే విషయంపై మాట్లాడుకున్నారు.

## అమ్రు మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీకి చెందిన ధనావత్ అమ్రు సోమవారం ఉదయం ధాన్యం ట్రాక్టర్‌న తీసుకోని కేజేఆర్ కాలనీ నుంచి మిర్యాలగూడకు వస్తుండగా మార్గమధ్యలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ నుంచి కిందపడిపోయి మృతిచెందాడు. కేసు నమో దు చేసుకున్న వాడపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి వచ్చి అమ్రు మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## ఫంక్షన్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణానికి చెందిన కందాల చంద్రశేఖర్ రెడ్డి నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సోమవారం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో నెల్లిబండ సర్పంచ్ ఆడెపు రాఘవులు మాజీ ఉపసర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మణ్ నాయకులు పన్నాల రాఘవ రెడ్డి,లింగాల వెంకన్న,చౌగోని శ్రీను,నాగులంచ వెంకటేశ్వరరావు,గాజుల సుకన్య ఫంక్షన్ హాల్ యజమాని కందాల చంద్రశేఖర్ రెడి,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం



**ప్రజాపక్షం/రాజపేట :** అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. పారదర్శకమైన పద్ధతిలో అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని, పేదల ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అనంతరం చల్లురు, బేగంపేట, రాజాపేట పట్టణం, సోమారం, కాల్వపల్లి, బసంతపురం, నేమిల, పారుపల్లి, నర్సాపురం గ్రామాల్లో పర్యటించి రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రైతు సంక్షేమమే పరమావధిగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేస్తూ, పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షించడమే ఈ పర్యటన ఉద్దేశమని ఆయన వివరించారు.

# విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఆర్టిజన్ ఉద్యోగులు విధులు బహిష్కరించి చేపట్టిన సమ్మె సోమవారం 6వ రోజుకు చేరుకోగా ఆయన పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని, ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని సంస్థలో విలీనం చేయాలని కోరారు. కార్యక్రమంలో నర్సింగ్ రాము, నెమలి ఆదిరెడ్డి, బైరం అశోక్, వల్లంపట్ల మదు, గాలిబ్, ఆనంద్, లలిత, సరిత, దుండిగాల అంజయ్య, ఎర్రమళ్ల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ జి కళాశాలలో సామాజిక విప్లవకారుల జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సామాజిక విప్లవకారులు మహాత్మా జ్యోతిబా ఫులే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బాబు జగజ్జీవన్ రామ్ ల జయంతి వేడుకలను సోమవారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో స్టాఫ్ క్లబ్ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవి కుమార్ మాట్లాడుతూ, ఈ ముగ్గురు మహనీయులు కేవలం ఒక వర్గానికో, కులానికో పరిమితం కాదని, వారు యావత్ భారతదేశానికి గర్వకారణమని కొనియాడారు.దేశంలో అణగారిన వర్గాలకు, మహిళలకు విద్యను చేరువ చేయడంలో ఫులే చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులను కాపాడుకుంటూ, అంబేద్కర్ ఆశించిన శిక్షణ,సంఘటన,పోరాటం అనే మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ కార్యదర్శి సిహెచ్. సుధాకర్, విద్యాత్మిక సమన్వయకర్త బత్తిని నాగరాజు, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వెల్దండి శ్రీధర్,మహిళా సాధికారికత విభాగం అధ్యక్షులు డాక్టర్ జి.భాగ్యలక్ష్మి, రాజానీతి శాస్త్ర విభాగం అధ్యక్షులుడాక్టర్ ఎ. మల్లేశం, అధ్యాపకులుడాక్టర్ భట్టు కిరీటం,డాక్టర్ అనిల్ బొజ్జ, డాక్టర్అనిల్ అబ్రహం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిపి మండల్ వర్ధంతి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం మరియు బిపి మండల్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో బిపిమండల్ వర్ధంతి కార్యక్రమాన్ని నల్లగొండలో ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల్ కమిషన్ ద్వారా ఓబీసీలకు రిజర్వేషన్లు సాధించిన బి.పి. మండల్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన మార్గం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు.యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు,విగ్రహ కమిటీ సభ్యులు తరాల పరమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు ఎల్‌వి యాదవ్,వోలి సమీర్ కుమార్,గుండెబోయిన జానయ్య యాదవ్,దొంగరి యాదగిరి,దుడుకు లక్ష్మీనారాయణ,మునాసు ప్రసన్న ఉన్నారు.



## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని హాక పెద్దాపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పెద్దాపురం సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్ నాంపల్లి,మండల తాహసిల్దార్ దేవా సింగ్,హక పెద్దపురం సెంటర్ ఇన్చార్జ్ డాక్టర్ జి విజయకుమార్‌లు కొబ్బరికాయలు కొట్టి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.నాంపల్లి తాహసిల్దార్ దేవా సింగ్ మాట్లాడుతూ దొడ్లు,సన్నాలు,వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో పెద్దాపురం గ్రామ ఉపసర్పంచ్ బక్క రాంబాబు, వార్డు మెంబర్లు పోలేని ప్రశాంత్,నాంపల్లి పార్వతమ్మ శంకర్ పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం మరియు నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని జనంపల్లి, ఇస్కిళ్ల, నీర్నెముల, సిరిపురం, వెల్లంకి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ శాస్త్రి, ఎంపీడీఓ ఏ.రాములు, వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

## రోడ్డు నియమాలు పాటించాలి



**ప్రజాపక్షం/త్రిపురారం:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల కార్యక్రమంలో భాగంగా రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సును నిర్వహించారు. మండల కేంద్రంలో రైతు వేదిక నందు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసు నమోదు చేస్తామన్నారు. 18 సంవత్సరాలు దాటిన వ్యక్తులు మాత్రమే వాహనాలు నడవాలని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల వాహనాలకు వాహన పత్రాలు ఇన్సూరెన్స్ తప్పక చేయించుకొని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్ రెడ్డి తాసిల్దార్ ప్రమీల ఎస్సై కే నరేష్ ఎంపీడీవో విజయ కుమారి డాక్టర్ వనిత ప్రజాపతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధికి టీకాలు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండలంలో ఆబిద్ నగర్‌లో సర్పంచ్ నాయిని అమరావతి రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పశువులకు గలికుంటు వ్యాధి టీకాలు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని అమరావతి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పశువులలో ఎండాకాలం సీజన్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు పశువైద్యాధికారులతో టీకాలు వేయిస్తున్నట్లు, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వద్ద ఉన్న పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంబాల ఉమేష్, వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, అజంతా, మంజుల, జానమ్మ మండల పశు వైద్యాధికారి సహాయకులు నర్సింహా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత బహుజనుల పాలిటి దేవుడు అంబేద్కర్

**ప్రజాపక్షం/నాంపల్లి :** మండలంలోని వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల విద్యాధికారి మల్లికార్జున రావు మాట్లాడుతూ దేశానికి ఒక దారి చూపిన మహనీయుడు అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరు నడుంకట్టాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ చిత్రపటాన్ని నల్లబల్ల పై చక్కగా గీసిన బుషిపాక నక్షత్రను,అంబేద్కర్ వేషధారణ చేసిన నారపాక దిలీప్‌ను అభినందించారు.ఈకార్యక్రమంలో నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్,వడ్డెపల్లి గ్రామ సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు,ఉప సర్పంచ్ బుషిపాక యాద య్య,గ్రామ కార్యదర్శి శివ కుమార్ అంగన్వాడీ టీచర్ నవనీత,పాఠశాల ఉపాధ్యాయులు కిరణకుమార్,లక్ష్మి,సిఆర్‌పి కేశవులు పాల్గొంటున్నారు.

